Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 136 | హైదరాబాద్ | శనివారం | 27 -01 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## రంగుల తలపాగా ధరించిన మోదీ



**తెలంగాణ వీణ/ఢిల్లీ:** గణతంత్ర వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ధరించే తలపాగా ఎప్పుడూ వార్తల్లోకి వస్తూ ఉంటుంది. ప్రతి ఏటా రిపబ్లిక్ డే నాడు ఒక విభిన్నమైన తలపాగా ధరించడం ప్రధానికి అలవాటు. గత ఏడాది జోధ్ పురి పక్రంగి తలపాగా ధరించారు. ఈసారి ఆయన తెల్లటి కుర్తా పైజామా ధరించి, గోధుమ రంగు నెహ్రూ జాకెట్‌ను వేసుకున్నారు. ఇక ఈసారి రంగు రంగుల తలపాగా ధరించి, ప్రత్యేకంగా కనిపించారు. గణతంత్ర దినోత్సవం నాడు ఆయన మొదట నేరుగా యుద్ధవీరుల స్మారక స్థూపం వద్దకు వచ్చి నివాళులు అర్పించారు. రిపబ్లిక్ డే వేడుకలు జరుగుతున్న కర్తవ్యపథ్‌కు వెళ్లారు.



# మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైంది: గవర్నర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైందని, మన రాజ్యాంగ నిర్మాతలు ముందుచూపుతోనే వ్యవహరించారని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్‌కు సిఎం రేవంత్ రెడ్డి, సిఎస్, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసులు సైనికుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. అన్ని వర్గాల ఆశలు, ఆశయాల సాధనకు రాజ్యాంగం తోడ్పడిందని పేర్కొన్నారు. మన దేశం భిన్న జాతులు, మతాలు, కులాల సమూహారం అని గవర్నర్ తెలిపారు. అందరినీ ఐక్యం చేసి ఒకే జాతిగా నిలబెట్టిన ఘనత రాజ్యాంగానిదేనని, రాజ్యాంగం మార్గదర్శకత్వంలో ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయమని స్పష్టం చేశారు.రాజ్యాంగ నిర్మాతలకు, దేశ ప్రజలకు ఈ ఘనత దక్కుతుందని, రాజ్యాంగా స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోరని, పోరాటాలు, తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి ఇచ్చిందని, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణను ప్రజలు సాధించుకున్నారని గవర్నర్ తెలిపారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గడిచిన పదేళ్లలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. నియంతృత్వ ధోరణితో వెళ్లడాన్ని తెలంగాణ సమాజం సహించదని, ఎన్నికల్లో తీర్పు ద్వారా నియంతృత్వ ధోరణికి చరమగీతం పాడారని తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని గవర్నర్ తెలిపారు. అహంకారం, నియంతృత్వం చెల్లదని విస్పష్టమైన తీర్పు ఇచ్చారని, విధ్వంసానికి గురైన వ్యవస్థలను పునర్ నిర్మాణం చేసుకుంటామని వివరణ ఇచ్చారు.

## న్యాయసూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకేలా ఉండాలి: హరీశ్ రావు



**తెలంగాణ వీణ/సిద్దిపేట:** కాంగ్రెస్, బీజేపీల రహస్య మైత్రి మరోసారి బయపటపడిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంతో ఇరు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలైదని విమర్శించారు. బీజేపీ అజెండా మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి మేలు చేసేలా గవర్నర్ తమిళిసై పనిచేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను పార్టీల్లో ఉన్నారంటూ ఎమ్మెల్సీలుగా నియమించేందుకు గవర్నర్ నిరాకరించారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ఏకంగా ఒక పార్టీ అధ్యక్షుడిని సిఫారసు చేస్తే ఆమోదించారని తెలిపారు. ఇది ద్వంద్వ నీతి కాదా, కాంగ్రెస్ అనుకూలంగా వ్యవహరించడం కాదా అని ప్రశ్నించారు.గతంలో క్రీడా, సాంస్కృతిక, విద్యా, సామాజిక, సేవా రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు రాజకీయ కారణాలతో ఆమెదించలేదు. ఇప్పుడు ఎందుకు ఆమెదించారని వెల్లడించారు. న్యాయసూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకేరకంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ గవర్నర్ తేడా చూపిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్‌ను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్రలో గవర్నర్ భాగస్వామి కావడం దురదృష్టకరమని చెప్పారు.

## త్వరలోనే నేనూ ప్రజల్లోకి వస్తా.. : కేసీఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు.సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు.బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవ రావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.



## కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం.. బండి సంజయ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని కరీంనగర్ నుండే పూరించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందులో భాగంగా ఈనెల 28న కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో 10 నుండి 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించబోతున్నామన్నారు. ఈరోజు సాయంత్రం ఎస్సారార్ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఎల్లుండి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనానికి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పనులను పరిశీలించారు. కేంద్ర హెూంమంత్రి రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులతోపాటు జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగంతోనూ చర్చించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూకేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎల్లుండి తెలంగాణకు వస్తున్నారు. మూడు క్లస్టర్ మీటింగుల్లో పాల్గొంటారు. ఎలక్షన్ మేనేజ్ మెంట్ మీటింగ్ లో పాల్గొంటారు. వీటితోపాటు చారిత్రక కట్టడాలను సందర్శిస్తారన్నారు. అందులో భాగంగా ఈనెల 28న ఉదయం పాలమూరులో క్లస్టర్ మీటింగ్ లో అమిత్ షా పాల్గొంటారన్నారు. ఆ తరువాత మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్ చేరుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. 10 వేల నుండి 20 వేల మంది కార్యకర్తలు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు. పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తారన్నారు. ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. కాబట్టి ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నానన్నారు.కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చింది ? ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందనే అంశంపై పూర్తి వివరాలను గ్రామాల వారీగా వివరిస్తామన్నారు. ఫిబ్రవరి 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాత్ర ప్రారంభిస్తున్నానన్నారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తా. సమయాభావాన్ని ద్రుష్టిలో పెట్టుకుని ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లేటప్పుడు మాత్రం వెహికల్ లో వెళతానని, దాదాపు 20 రోజులపాటు యాత్ర కొనసాగిస్తానన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుస్తా కేంద్రం చేసిన కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తానన్నారు.గవర్నర్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ...బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు రద్దు చేశారు. గవర్నర్ వ్యవస్థను అవమానపర్చిన

వివరాలు 2లో

## గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గవర్నర్ వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన దాసోజు శ్రవణ్, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను గత ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తే.. రాజకీయపరమైన సంబంధాలు ఉన్నాయని చెప్పి వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని విమర్శించారు. కానీ ఇప్పుడు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోదండరాంను ఎలా ఆమోదిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేఘాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీచేసిన కోదండరాంను ఏరకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పనిచేస్తున్నారని, రాజ్‌భవన్ నడుస్తున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు.గవర్నర్ సీఎం రేవంత్ రెడ్డికి బాధ్యులు కాదని రాష్ట్ర ప్రజలకు బాధ్యులనే విషయం గుర్తుంచుకోవాలని హితవుపలికారు. నాడు కనిపించిన రాజకీయ నేపథ్యానికి ఉన్న అభ్యంతరాలు నేడు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఫెవికాల్ బంధం మేరకు నిర్ణయం తీసుకున్నారా అనే విషయం చెప్పాలన్నారు. ఈ నామినేషన్ల అంగీకారం కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కును తెలియజేస్తుందని చెప్పారు.

### సర్పంచుల పదవీకాలం పొడిగించాలి..

సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ఎన్నికైన సర్పంచుల పదవీకాలం పొడగించాలి.. కానీ ప్రత్యేక ఇన్‌చార్జీలను పెట్టవద్దొన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు

వివరాలు 2లో

## కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మూర?త్వపు పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఒక మహిళా గవర్నర్ ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారన్నారు. గవర్నర్ పర్యటనలకు ప్రోటోకాల్ పాటించలేదు. అధికారులను కూడా గవర్నర్ వద్దకు వెళ్లనీయలేదన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన పార్టీ బీఆర్ఎస్. అందుకే ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారన్నారు. వాళ్ల అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లోనే ఉన్నారన్నారు. గవర్నర్ అంటే రబ్బర్ స్టాంపులా ఉండాలనుకుంటున్నారు. రాజ్యాంగానికి లోబడి పనిచేసే వాళ్లు వాళ్లకు పనికిరారు. రాజ్యాంగాన్నే మార్చాలని అంబేద్కర్ ను అవమానించారన్నారు. ప్రపంచంలో అత్యున్నత ప్రజాస్వామిక దేశం ఏదంటే ఠక్కున ఇండియా పేరే చెబుతారంటే.. మన రాజ్యాంగం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు తమ తమ రాజ్యాంగాలను మార్చుకున్నాయి.. కానీ భారత్ మాత్రం రాజ్యాంగాన్ని 105 సార్లు సవరించినా మౌలిక స్వరూపాన్ని మాత్రం మార్చకుండా చెక్కుచెదరకుండా ఉన్న గొప్పతనం మన రాజ్యాంగానిద్దేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీది మూడో స్థానమే ఇంకా గుండా గిరి చేస్తాం.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడతామంటే ప్రజలు బీఆర్ఎస్ నేతలపై తిరుగుబాటు చేస్తారు జాగ్రత్త అని బండి సంజయ్ అన్నారుద.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి



**తెలంగాణ వీణ/ములుగు:** జిల్లాలో ఎస్సి వాడలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా జెండా కడుతుండగా విద్యుత్ తీగలు తాకి ఇద్దరు యువకులు చనిపోయారు. మరో యువకుడు చక్రి తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క పరామర్శించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు గాడ విజయ్(25), అంజిత్(35)గా గుర్తించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజీ డిజిపి మహేందర్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సెక్రెటరీ అనితా రామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీ కుమారి, అనితా రాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయిం చారు. రెండు రోజుల కిందట టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా నియమి స్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్ రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు. టిఎస్‌పిఎస్‌సి నిబంధనల ప్రకారం చైర్మన్‌గా కమిషన్ సభ్యులుగా నియమితులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్ రెడ్డికి ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## 'పద్మ' అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల నుంచి 'పద్మ' అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రముఖ నటుడు చిరంజీవికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం నుంచి పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన దాసరి కొండప్ప, జనగామకు చెందిన గడ్డం సమ్మయ్యను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సిఎం రేవంత్ అభినందించారు. అద్భుతమైన కళా నైపుణ్యంతో వీరిద్దరూ తెలంగాణ సంస్కృతి కళను దేశమంతటా చాటి చెప్పారని సిఎం రేవంత్ ప్రశంసించారు.



# ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి

**- 2030 నాటి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి చేస్తాం - విద్యుత్తు రంగాన్ని రూ. 81 వేల కోట్ల పైబడి అప్పుల పాలు చేసిన గత ప్రభుత్వం**

**- ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తికి పునాదులు వేసిన దివంగత ప్రధానులు ఇందిరా, రాజీవ్ గాంధీ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తికి ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం, షాబాద్ మండలం, చందన వెల్లి గ్రామంలో జున్నా సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి ప్లాంటును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. స్టింగర్ మిషన్ యూనిట్ ను ప్రారంభించిన అనంతరం సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి విధానం గురించి అక్కడ ఉన్న ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్యానల్ ఉత్ప త్తికి సంబంధించి గ్లాస్ లోడింగ్, భస్సింగ్, లే అప్, ల్యామి నేటింగ్ ఫ్రేమింగ్, క్యూరింగ్ లైన్, క్లీనింగ్ సెక్షన్, సన్ సిమ్ లెటర్, ఐ పోర్టు, ఫైనల్ ఈ.ఎల్ ప్రాసెస్ యూనిట్స్ ను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న మీడియాతో ఆయన మాట్లాడారు. 2030 సంవత్సరం నాటికి ప్రజలకు ఉన్న డిమాండ్ కు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్తు ను ఉత్పత్తిని చేస్తామన్నారు.

ప్రపంచంలో మానవ జాతికి విద్యుత్ శక్తికి మధ్యన విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. విద్యుత్ శక్తి అవసరాల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతున్న క్రమంలో ఆ డిమాండ్ కు అనుగుణంగా ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా సౌర శక్తి, పవన శక్తి, హైడెల్, చెత్త నుంచి తయారు చేసే విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుతూ ప్రజల అవసరాలు తీర్చుతామని చెప్పారు. విద్యుత్తు రంగంపై గత ప్రభుత్వం 81 వేల కోట్ల రూపాయల పైబడి అప్పుల భారం మోపిందన్నారు. ఈ అప్పుల భారాన్ని అధిగమించి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇప్పుడున్న థర్మల్ విద్యుత్తు కు ప్రత్యామ్నాయ మార్గాలతో అధిక విద్యుత్తు ఉత్పత్తిని పెంచుతామన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్తు ను దేశం ప్రజలకు అందించేందుకు దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వేసిన పునాదులు దేశవ్యాప్తంగా ప్రజల అవసరాలు తీర్చుతున్నాయని వివరించారు. భవిష్యత్తు ప్రజల అవసరాలను తీర్చే విధంగా స్థాపించిన ఈ కంపెనీ వృద్ధి చెందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. పరిశ్రమ నిర్వాహకులు జున్న శేఖర్ రెడ్డి, జున్న బస్వీ రెడ్డి, ఈదుల నరేందర్ రెడ్డి, భీమవరపు అనిల్ కుమార్ రెడ్డి, భీమవరపు దుర్గాప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం కోసం త్వరలో మహాధర్నా

**- ప్రతి జిల్లాలో, యూనివర్సిటీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు**
**- పూలేకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్**
**- 8,9,10వ తరగతుల పాఠ్యపుస్తకాల్లో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పొందుపర్చాలి**
**- రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీలు, కుల సంఘాల నేతలు, మేధావులు - రౌండ్ టేబుల్ సమావేశంలో 9 తీర్మానాలకు ఆమోదం**




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ప్రతిష్ఠించాలన్న డిమాండ్ తో త్వరలో మహాధర్నా చేస్తామని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. దానికి సంబంధించి కొద్దిరోజుల్లో తేదీలను వెల్లడిస్తామని చెప్పారు. వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం కోసం భారత్ జాగృతిలో ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అపూర్వ స్పందన లభించింది. పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు, రచయితలు, ప్రొఫెసర్లు హాజరయ్యి మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. అనంతరం 9 తీర్మానాలను ఆమోదించారు. ప్రధానంగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఇచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి తదుపరి కార్యాచరణలో చేర్చుతామని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం తాము చేస్తున్న ఈ పోరాటానికి మద్ధతుగా రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి లేఖలు రాయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లాలో, యూనివర్సిటీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ధర్న చౌక్ వద్ద మహాధర్నా నిర్వహణ తేదీలను త్వరలో ప్రకటిస్తామని, ప్రతి గ్రామం నుంచి 10-15 పోస్టు కార్డులు పంపించడం వంటి సూచనలు వచ్చాయని, వాటిపై కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. ఏప్రిల్ 11లోపు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేలా చేస్తామని చెప్పారు. అలాగే, దేశం ఎటు వైపు వెళ్తుందన్న చర్చ జరుపుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భారత జాగృతి ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం పోరాటం చేసి సాధించామని గుర్తు చేశారు. బడుగుల కోసం పనిచేసిన ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ అవరణలో విగ్రహం ఏర్పాటు చేయాలని స్పీకర్ కు వినతి పత్రం అందించామని, తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల మద్ధతు కూడగట్టడానికి లేఖ అందించామని చెప్పారు. విగ్రహం పెట్టడంతోనే విగ్రహం వస్తుందా అని కొంత మంది ప్రశ్నిస్తున్నారని, కానీ బీసీల అభ్యున్నతి కోసం భారత్ జాగృతి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. బీసీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి పోరాటం చేస్తామని ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ల కోసం ఉద్యమించి సాధించామని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాని అన్నారు. అనేక సంఘసంస్కర్తల జయంతులను తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారికంగా నిర్వహించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మార్కెట్ కమిటీల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని, గత పదేళ్లలో బీసీల కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. ఆ పరంపర కొనసాగింపుగా ఏ ప్రభుత్వం వచ్చినా బీసీల కోసం పనిచేయాలని ఒత్తిడి చేస్తామని, అందులో భాగంగా తొలి అడుగుగా విగ్రహ సాధన కార్యక్రమాన్ని తీసుకున్నామని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్సీ కవిత గారు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాతర వేస్తున్నదని ఆరోపించారు. బీసీల అభ్యున్నత కోసం కృషి చేసిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారుఅసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ మద్ధతు ఉంటుందని, అసెంబ్లీలోనే కాకుండా ట్యాంక్ బండ్ పై కూడా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 125 అడుగుల పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించాలని స్పష్టం చేశారు. సీపీఐ(ఎంఎల్) నాయకుడు సుభాష్ మాట్లాడుతూ... సమాజానికి వెలుగునిచ్చి జీవితాన్ని మొత్తం అట్టడుగు వర్గాల కోసం ధారబోసిన వ్యక్తి జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ కవిత చొరువ స్ఫూర్తిదాయకమన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు బండారి శేఖర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయి కార్యాచరణ రూపకల్పన చేయాలని, గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా ఈ అంశాన్ని తీసుకెళ్లాలని సూచన చేశారు. కొన్ని వర్గాలకు పూలేను పరిమితం చేయడం సరికాదని సూచించారు. తన చుట్టూ ఈడీ, మోడీలు మూగినా కూడా మహిళా బిల్లు కోసం ఎమ్మెల్సీ కవిత పోరాటం చేశారని చెప్పారు. ఈ పోరాటాన్ని కూడా కూడా ముందుకు తీసుకెళ్తారన్న విశ్వాసం ఉందని అన్నారు. రచయిత సంఘిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు పుస్తకాల రూపంలో ప్రతిబడిలో ఆయన రాసిన రచనలు అందుబాటులో ఉండాలని, పాఠ్యపుస్తకాల్లో జీవిత చరిత్ర చేర్చాలని ప్రతిపాదించారు. ప్రతి విశ్వవిద్యాలయాల్లో పూలే పేరిట ఓబీసీ స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్య ద్వారానే సమాజం బాగుపడుతుందని పూలే చెప్పిన విధానాన్ని ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణకు పూలేకి ఎంతో అనుబంధం ఉందని వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పద్మశాలి సంఘం నాయకుడు శివశంకర్, ప్రొఫెసర్ తాటికొండ రాజయ్య, ఓయూ జేఏసీ నేత రాజారామ్ యాదవ్, సంచార జాతుల సంఘం ప్రో. కోలా శ్రీనివాస్, సీపీఐ నేత బాలమల్లేశ్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, వడ్డెర సంఘం నాయకులు మురళీ, బీఎస్పీ నాయకురాలు అనితా రెడ్డి, ఓబీసీ అధ్యయన కన్వీనర్ ఎర్రోజు శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘాల చైర్మన్ ఏల్చల దత్తాత్రేయ, రజక సంఘం అధ్యక్షుడు ముప్పు భిక్షపతి, సీపీఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకుడు రాజేశ్, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాచమల్ల బాలకృష్ణ, బీసీ సంఘం నాయకులు ఓరుగంటి వెంకటేష్, బాలమణి, మున్నూరు కాపు సంఘ: నాయకుడు మహేందర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంధం రాములు, గంగపుత్ర సంఘం అధ్యక్షురాలు రేణుకా, గౌడ సంఘం ఉపాధ్యక్షురాలు కీర్తి లతా గౌడ్, టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, అఖిల భారత సగర మహా సంఘం అధ్యక్షుడు విజయేంద్ర సాగర్, నాయిబ్రాహ్మణ సంఘం నేత దేవరకొండ నాగరాజు, బీసీ సంఘం నాయకుడు సీహెచ్ కుమారస్వామి, వాల్మికీ బోయ సంఘం నాయకుడు మాండ్ల కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుడు వెంకన్న, ఎఫ్ ఎల్ వై అధ్యక్షులు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పాలనచేయాలి కానీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఇంచార్జీలు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాలని చెప్పారు. కరోనా సమయంలో రెండేండ్లపాటు సర్పంచుల పరిపాలన సమయం పోయిందని, కాబట్టి పదవి కాలాన్ని ఆరు నెలలు లేదా సంవత్సరం మేర పొడిగించాలని లేదా ఎన్నికలు నిర్వహించే వరకు వారి కాలాన్ని పొడిగించాలన్నారు. కేవలం మంత్రులు అందుబాటులో లేరు, కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందుబాటులో లేరంటూ సర్పంచులు పూర్తిచేసిన కార్యక్రమాల ప్రారంభాన్ని కూడా ప్రభుత్వం అడ్డుకుంటున్నదని విమర్శించారు.

### నీచ మానవులు తమ బుద్ధి మారరు..

మంచి పదవిలో కూర్చోబెట్టినంత మాత్రాన నీచ మానవులు తమ బుద్ధి మారరని పెద్దలు ఎప్పుడో చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. రేవంత్ అహంకారం, వేకిలి వ్యవహారం చూస్తుంటే వాళ్లు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నామనుకుంటున్నారని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్సే ఇంకా అధికారంలో ఉన్నామనుకొని మమ్మల్ని ఆడిపోసుకుంటున్నారని విమర్శించారు. చేతనైతే ఎన్నికల్లో ఇచ్చిన 420 అమలుపర్చాలని సూచించారు.



రాజకీయాల్లో ఇలాంటి కుసంస్కారం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు ఇలాంటి విమర్శలు తప్పవన్నారు. ప్రజల దృష్టిని మరలచే ప్రయత్నాలు ఎన్ని చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు వెంటాడుతామని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు ప్రజలందరికీ తెలుస్తున్నదని కేటీఆర్ అన్నారు. ఒకటే రోజు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు ఒకటే బులిటిన్ ద్వారా రాజీనామా ఆమోదించారు. ఒకటే కోటా కింద ఉన్న ఎమ్మెల్సీలకు వేరువేరుగా ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో అమిత్ షాను కలవగానే ఒకే ఎన్నిక కాకుండా వేరువేరుగా ఎన్నికలు జరిగేటట్టు నిర్వహించారని చెప్పారు. ఒకేసారి ఎన్నిక జరిగితే ఒకటి బీఆర్ఎస్‌కి, మరొకటి కాంగ్రెస్‌కి వచ్చేదని తెలిపారు. బీజేపీ జాకీలు పెట్టి కాంగ్రెస్‌కి మద్దతుగా నిలుస్తున్నదని విమర్శించారు. ఇరు పార్టీల ఫెవికాల్ బంధమని ప్రజలకు తెలుస్తుందని చెప్పారు. బండి సంజయ్ కూడా మొన్న కాంగ్రెస్ బీజేపీ కొట్లాడుకోవద్దు బీఆర్ఎస్ అంతంచేద్దామన్నారు. నిన్న గుంపు మేస్త్రి కూడా అదే మాట అన్నారని గుర్తుచేశారు. కాగా, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ వీణ స్పందన

**తెలంగాణ వీణ/ఎస్సీ కార్పొరేషన్:** తెలంగాణ వీణ పత్రికలో అంబేద్కర్ నీ విస్మరించిన షర్మిల అనే శీర్షిక ప్రచరితమైన వార్తకు స్పందించిన కాంగ్రెస్ నాయకులు ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులకు జరిగిన షర్మిల ప్రచార యాత్రపై ఏలూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ రాజనాల రామ్మోహన్రావు వివరించి తెలియచెప్పారు. ఏలూరు నవాబుపేటలో గల ఎస్సి,ఎస్టి కులసంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు మాట్లాడుతూ నిన్న ఏలూరు లో షర్మిల యాత్ర విజయవంతం అయ్యిందని కాకపోతే సెక్యురిటి ఇబ్బందుల వల్ల పాతబస్టాండ్ వద్ద షర్మిల అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేయలేదని అంతే తప్ప మరే



కారణం లేదని అన్నారు. జెఏసి చైర్మన్ చాగంటి సంజీవ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారిని షర్మిల విస్మరించటం తప్పెనని,అక్కడ సరయిన అవకాశం లేకపోవటం వలన షర్మిల అదమనిషి కావటంతో అనుకూల వాతావరణం లేక కారు దిగలేదని దానికి గాను కాంగ్రెస్ ఏలూరు జిల్లా నాయకులు క్షమాపణలు చెప్పరని ఇకముందు ఇటువంటి పరిస్థితులు రాకుండా చూసుకొంటా మని అలాగే మరల ఏలూరు వచ్చినప్పుడు తప్పకుండా అంబేద్కర్కి నివాళి అర్పించి మిగతా కార్యక్రమాలకు హాజరు అవ్వుతా మని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో దళిత నాయకులు ఏరికిపాటి విజయ్,దళిత ప్రజా సమితి అధ్యక్షులు కె రవికుమార్,బత్తుల అశోక్,ఆర్.సురేష్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పోలీసుల గౌరవ వందనం



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం పోలీసు శాఖకు చెందిన 7 విభాగాల కంటింజెంట్ లు కార్యక్రమ ముఖ్యఅతిథి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు పరేడ్ కమాండర్ ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్. పి . పవన్ కుమార్ సారధ్యంలో గౌరవ వందనం అందించారు. ముందుగా ఆర్మడ్ రిజర్వు కంటింజెంట్ విభాగంలో ప్లాటూన్ కమాండర్ బి. నరేంద్ర కుమార్, ఎం. రామారావు సారధ్యంలో ఆర్మడ్ పోలీస్ బృందం, ఎం. భాస్కర రావు, కె.వి.వి. సత్యనారాయణ సారధ్యంలో 2వ ఆర్మడ్ పోలీస్ బృందం, సివిల్ పోలీస్ కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ షైక్ మదీనా భాష, ఎస్. రాజేంద్ర ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ బృందం , హెూమ్ గార్డ్స్ కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ ఎన్ .వి. సత్యనారాయణ, డి. కనకరాజు సారధ్యంలో హెూమ్ గార్డ్స్ కంటింజెంట్ బృందం, 19 బెటాలియన్ ఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్ విభాగంలో ప్లాటూన్ కమాండర్ ఎస్ కె. అబ్దుల్ ఆషీన్ , ఏ . గీతాంజలి ఆధ్వర్యంలో ఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్ బృందం, 19 బెటాలియన్ ఎన్ సి.సి.బాయ్స్ కంటింజెంట్ విభాగంలో ప్లాటూన్ కమాండర్ వి.ఎస్.వి. సంతోష్, ఎం. రాజేష్ ఆధ్వర్యంలో ఎన్ సి.సి.బాయ్స్ కంటింజెంట్ బృందం, బ్యాండ్ కంటింజెంట్ విభాగంలో బ్యాండ్ మాస్టర్ ఎం. సిహెచ్. కుమార్ బాబు ఆధ్వర్యంలో బ్యాండ్ కంటింజెంట్ బృందం గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్. పి . పవన్ కుమార్ కు కలెక్టర్ మెమెంటో అందజేశారు.

## సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రములు



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రశంసా పత్రాలు అందించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జిల్లా సమాచార. పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న డి. సౌర్య ప్రసాదు, ఆఫీసు సభార్డినేట్ యం.మల్లేశ్వరి లు ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. డి. సౌర్య ప్రసాదు, యం.మల్లేశ్వరి లను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరాలు




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** అయోక ఫార్మాసిటికల్స్ ముంబై మరియు ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కలపర్రు ఎంపీపీ స్కూల్ లోని మరియు హనుమాన్ జంక్షన్ ద్వారకా రియల్ ఎస్టేట్లోని మెగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యుడీషియల్ మెంబర్ , ఎన్సీఎల్టీ ముంబై బెంచ్ వేములపల్లి కిషోర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థతో కలిసి అయోక ఫార్మాసిటికల్స్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని, వ్యాపారంతో పాటు కొంత సమాజ సేవకు వినియోగించాలనే ఉద్దేశంతో ఉచితంగా మందులను పంపిణీ చేయడం గొప్ప విషయం అని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య శిబిరాల నిర్వహణకు కమిటీ సభ్యులతో పాటు, అయోక ఫార్మా సిటికల్స్, ముంబై ఎం.డి ప్రహ్లాద్ సతి మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. వీటితోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యులు పరివేక్షణలో షుగరు, బిపి, హిమోగ్లోబిన్, రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వసుధ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సిఎండి రామా కోటేశ్వరరావు, అయోక ఫార్మా సిటికల్స్, ముంబై ఎం.డి ప్రహ్లాద్ సతి, డాక్టర్ వరప్రసాదరావు, కలపర్రు గ్రామ సర్పంచ్ వట్రపు విష్ణు తులసి కోటిరెడ్డి, గుత్తా శ్రీను, అసిస్టెంట్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సి డి ఎస్ సి ఓ బి.వెంకటేశ్వర్లు, ఆరో వ్యాక్సిన్ అసిస్టెంట్ మేనేజర్ బి.రామ్ లాల్, రెడ్ క్రాస్ కార్యదర్శి కేబి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల సేవలు మరువలేనివి

### - భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది దేశ భక్తుల త్యాగల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, బ్రిటిష్ పాలన అనంతరం సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించి, భారత సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజా స్వామ్య, గణతంత్ర రాజ్యంగా దేశం అవతరించిదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శు క్రవారం 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. గౌరవ వందన చేశారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ఎన్నుకున్నారని చెప్పారు. రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను నాటి నుండి గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌలభ్యం లభించిందని చెప్పారు. ఇప్పటి వరకు 10 లక్షల 19వేల200 మంది మహిళలు బస్సులో ప్రయాణించారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పేదలకు రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. 252 మందికి వైద్య సేవలు అందినట్లు చెప్పారు. అభయ అస్త్రంలో జిల్లాలో 3 లక్షల 34 వేల 227 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి గ్రామం యూనిట్ ప్రణాళికలు రూపకల్పనలో ప్రభుత్వం ముందుకెల్లుందని చెప్పారు. అందరి సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు పలువుర అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## ఆర్పీఎస్ఎఫ్ గౌరవ వందనం స్వీకరించిన హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ వైశ్నోయ్




**తెలంగాణ వీణ/తార్నాక:** రైల్వే ఆస్తుల రక్షణ....ప్రయాణికుల రక్షణ కోసం రైల్వేప్రొటక్షన్ ఫోర్స్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదని హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ వైశ్నోయ్ కొనియాడారు. సికింద్రాబాద్ మౌలాలి 7వ బిఎన్ఆర్పిఎస్ఎఫ్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ డిఆర్ఎం లోకేష్ వైశ్నోయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్పీఎస్ఎఫ్ బృందం చే డిఆర్ఎంకు గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వాహణలో అత్యుత్తమ ప్రతిభకనబర్చి ప్రయాణికుల రక్షణ,ప్రాణాలు కాపాడిన వారికి, ఆస్తుల రక్షిణ కోసం కృషి చేసిన 32 మంది సిబ్బందికి కమాండేషన్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. అదేవిదంగా వివిద క్రీడా పోటీల్లో గెలుపొందిన ఆర్పీఎస్ఎఫ్ సిబ్బందికి బహుము తులు సర్టిఫికెట్లను అందజేశారు. సిబ్బంది పిల్లల కోసం కూడా క్రీడాపోటీలు నిర్వహించారు. ఆర్ పి ఎస్ ఎఫ్ సిబ్బంది చేసిన తగ్గాఫర్ క్రీడ విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా సిబ్బంది పిల్లలు దేశభక్తిని పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల వేశాధరణతో ఆకట్టుకున్నారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ తో పాటు ఎంతో మంది మహనీయుల వేశాధరణలతో అలరించారు. దీంతో ఈ క్రీడా మైదానం పండుగ వాతావరణం నెలకొంది. కమాండింగ్ ఆఫీసర్ సురేంద్ర హెూజా, ఆషాహెూజా, అర్జెటెంట్ డి. శ్రీనివాస రావు, ఏసీ..1 జి. శ్రీనివాస్, ఏసీ... 2 జె. కె. శ్రీ వాస్తవతో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఆత్మకూరు మండలంలో 75వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా (నీరుకుళ్ళ)కందిబండ ప్రాథమిక పాఠశాలలో అలాగే అంగన్వాడి సెంటర్ల లో మరియు ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడివిడిగా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి గణతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఎగురవేశారు అంగాన్వాడి సెంటర్ టిచర్ అర్షం సుమలత, ప్రగతి యూత్ లో అధ్యక్షుడు అర్షం చంద్ర మౌళి ఘనంగా జెండాను ఎగురవేశారు ఈ యొక్క వేడుకలో చిన్నారులు విద్యార్థులు వారి తల్లులు గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి వారికి వివిధ అటలపోటిలు నిర్వహించారు,ఈ క్రీడలలో మ్యూజికల్ చైర్ రంగవల్లి స్కిప్పింగ్.పరుగు పందెంలో ఆటల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కందిబండ గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆర్షం అశోక్ తన తండ్రి కీ శే లు ఆర్షం రామయ్య జ్ఞాపకార్థంగా ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. వీరితో పాటు ఆర్షం శ్రీనివాస్.జడ్పీ హైస్కూల్ పిఈటి శ్రీధర్ సహాయం చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ భారత ఆగస్టు 15 1947న బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందింది రాజ్యాంగాన్ని నవంబర్ 26 1949 న రాజ్యాంగ సభ ఆమోదించింది జనవరి 26న 1950న అమల్లోకి వచ్చింది భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈరోజును జాతీయ జెండాను ఆవిష్కరించారు అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం మరియు వ్రాతపూర్వక రాజ్యాంగంతో భారతదేశం గణతంత్ర రాజ్యాంగ మారడాన్ని సూచించే ముఖ్యమైన రోజు దేశ రాజ్యాంగం మరియు అది ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాస్వామ్యం లౌకికవాదం మరియు ఐక్యత వంటి విలువలను జరుపుకునే రోజే గణతంత్ర దినోత్సవం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు అర్షం రాజ్ కుమార్ మధుకర్ రాజేష్ రాజేందర్ సతీష్ కుమార్ వినయ్ రాజు స్వామి నిఖిల్ లక్ష్మణ్ బాలచందర్ సునీల్ మహేందర్ శంకర్ విష్ణు బాబు విజేందర్ రంజిత్ శ్రీను కిరణ్ కుమార్ మాణిక్యం జనార్ధన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఉద్యాన శాఖ ఉన్నతాధికారి చక్రపాణిని కలిసిన జాగృతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ




**తెలంగాణ వీణ /ఉప్పల్:** దీర్ఘకాలిక పంటలైన పండ్లు మరియు అటవీ జాతి మొక్కలను సాగుచేస్తున్న రైతులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఇస్తున్న కార్బన్ క్రెడిట్స్ నగదు ప్రోత్సాహకాలను తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులందరికీ జికేఫ్ అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలోని వికారాబాద్ జిల్లాలో జాగృతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు అందిస్తున్న విషయం పాఠకులందరికీ విధితమే.ఈ విషయం అందు వికారాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ ఉన్నతాధికారి చక్రపాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా వచ్చే కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ గురించి అవగాహన కల్పించడంతోపాటు వారి యొక్క సందేహాలకు సమాధానం ఇవ్వడం జరిగింది. చక్రపాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం రైతులందరికీఉపయోగ కరమని అందుకు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి సంస్థ అధినేత జి దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గారు, జి కేఫ్ టీం లక్ష్మినారా యణ, కృష్ణ, ఆదర్శ రైతు నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రమేష్కు ప్రతిష్టాకరమైన డిజిపి అవార్డు

**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసి కోవిడ్ టైములో తన వంతు ప్రజలకు సేవలందించిన రమేష్ బదిలీపై దెందులూరు హెడ్ కానిస్టేబుల్ గా చేస్తున్న బసవ రమేష్ కు పోలీస్ శాఖలో ప్రతిష్టాకరమైన డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు లభించింది. భీమడోలు సీరియల్ మర్డర్స్ కేసుల్లో ఆయన అందించిన సేవలకు ఉన్నతాధికారుల సిఫారసు మేరకు హెడ్ కానిస్టేబుల్ రమేష్ కు ఈ అవార్డు లభించడం పట్ల ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎస్పీ మేరీ ప్రశాంతి ఈ అవార్డును రమేష్ కు అందజేశారు.

## మువ్వన్నెల జెండా ఆవిష్కరించిన స్వేరో నెట్వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నెట్వర్క్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల కన్వీనర్ బల్గూరి దుర్గన్న రాష్ట్ర అధ్యక్షులు వీరన్న ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో మహనీయులకు నివాళులర్పిస్తూ స్వేరో నెట్వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల జండా ఆవిష్కరణ కార్యక్రమం వేశారు ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు ఏకు రవికుమార్ ఒంటేరు కుమార్ వేణుగోపాల్ చరణ్ గోవింద శ్రీనివాస్ సదయ్య ఎల్తూరి శ్రీ వర్ధన్ భాను వర్ధన్ పెండేల మహేందర్ స్వేరో అల్లే సురేష్ ముదిరాజ్ ఎండి మునివర్ స్వేరో ఎండి ఫయాజ్ ఫజల్ జ్యోతి రవళి శ్రావణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి..

**తెలంగాణ వీణ/తార్నాక:** గణతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించుకొని తార్నాక లోని లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా నగర డిప్యూటీ శ్రీలత శోభన్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎండి సామ్, కోఆర్డినేటర్ బిందు, సెంటర్ హెడ్ మోనిక, తోపాటు వార్డ్ మెంబర్ యాదగిరి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్, స్మిత కోటేష్ గౌడ్, పద్మ మల్కరిలు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో గణతంత్ర ఉత్సవాలు

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో రిపబ్లిక్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నృత్య కిన్నెర సంస్థ నాట్య గురువు డాక్టర్ మద్దాలి ఉష గాయత్రీ శిష్య బృందం చే "స్వేఛ్ఛా భారతి" నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. బ్రిటిషర్లు ని తరిమి కొట్టి మన దేశానికి స్వతంత్ర యోధులు సాధించి పెట్టిన స్వతంత్ర పోరాట ఘట్టాలను కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించి మెప్పించారు. పాల్గొన్న కళాకారులూ వాసవి,నీరజ, ఆశ్రిత, దీపికా, లక్ష్మి వాత్సల్య, సహస్ర, దీక్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హెడ్ కానిస్టేబుల్ రమేష్‌కు ప్రతిష్టాకరమైన డిజిపి అవార్డు



**తెలంగాణ వీణ/ద్వారకాతిరుమల:** స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసి కోవిడ్ టైములో తన వంతు ప్రజలకు సేవలందించిన రమేష్ బదిలీపై దెందులూరు హెడ్ కానిస్టేబుల్ గా చేస్తున్న బసవ రమేష్ కు పోలీస్ శాఖలో ప్రతిష్టాకరమైన డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు లభించింది. భీమడోలు సీరియల్ మర్డర్స్ కేసుల్లో ఆయన అందించిన సేవలకు ఉన్నతాధికారుల సిఫారసు మేరకు హెడ్ కానిస్టేబుల్ రమేష్ కు ఈ అవార్డు లభించడం పట్ల ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎస్పీ మేరీ ప్రశాంతి ఈ అవార్డును రమేష్ కు అందజేశారు.



**ఏలూరు జిల్లాలింగపాలెం మండలం గోకవరంగ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ట్యాబులను విద్యార్థులకు అందజేస్తున్న వడ్లని హరనాథరాజు (జెడ్పీటీసీ సభ్యులు)మరియు మండలపు పెద్దచంటియ్య చిన్న చంటియ్య గారు నరసింహారావు గారు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు**

# సింగరేణి కంపెనీ ఆస్తులపై కన్నేస్తే ఉపేక్షించం

**- ఆస్తులను కాపాడుతాం అభివృద్ధికి బాటలు వేస్తాం**
**- కొత్తగా గనులు ప్రారంభానికి కృషి చేస్తాం**
**- రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేస్తాం**
**- సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి కంపెనీ ఆస్తులపై కన్నేస్తే ఉపేక్షించమని.. ఆస్తులను కాపాడుతూ కంపెనీ అభివృద్ధికి బాటలు వేస్తామని.. కొత్తగా గనులు ప్రారంభానికి కృషి చేస్తామని.. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని తీస్తామని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. శుక్రవారం సింగరేణి ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు చైర్మన్ బలరాం ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ముందుగా మైదానంలో చైర్మన్ బలరాం గౌరవ వందనం స్వీకరించిన తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు పేద దేశంగా వెనుకబడిన దేశంగా ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్నారు. ప్రతి రంగంలోని అభివృద్ధి కనిపిస్తుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో గల ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగా మనం గత 13 దశాబ్దాలుగా విశేషమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడుతో సహా దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు 20 పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రాలకు మన సింగరేణి సంస్థ బొగ్గును అందిస్తుందని తెలిపారు. తద్వారా లక్షలాది మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఆ విద్యుత్ దేశ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా స్పాంజ్ ఐరన్ సిమెంటు ఎరువులు మందులు సిరమిక్స్ వంటి రెండు వేల పరిశ్రమలకు మన కంపెనీ బొగ్గును సరఫరా చేస్తుందని తెలిపారు. దీంతో ఆ పరిశ్రమలు అభివృద్ధిలో ముందుకు పోతున్నాయని వివరించారు. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వతంత్ర భారత అభివృద్ధికి వెలుగులు పంచుతున్న మన నల్ల సూర్యులకు కార్మిక సోదరులకు అధికారులకు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఈ నెల రోజుల కాలంలో అనేక గనులను సందర్శించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ విషయంలో ముందున్నామని తెలిపారు. అయినప్పటికీ ఇంకా ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కార్మికుల వైద్య సౌకర్యాలు మెరుగుపరచడం కోసం అన్ని ఆసుపత్రులని ఆధునికరించడం జరిగిందని తెలిపారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆధునిక యంత్ర పరికరాలను ఐదు చోట్ల ఆక్సిజన్ ప్లాట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్షణపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. సింగరేణి క్వార్టర్ల స్థలాలను ఆక్రమించి ఉన్న వారిని వెంటనే తొలగించి తిరిగి వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏడాది పొడుగునా ఉచితంగా అనేక శిక్షణలు ఇవ్వడం కోసం గోదావరిఖని మందమర్రి చెన్నూరులలో ఈ ఏడాది అత్యాధునిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. దీనిని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తద్వారా నిరుద్యోగులైన వారికి ఉపాధి అవకాశాలు తేలికగా లభిస్తాయని చెప్పారు. సింగరేణి సంస్థ నేడు లాభాల్లో ఉంది కాబట్టి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. లాభాలు ఎక్కువగా రావాలంటే మనం పనితనాన్ని మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెండుసార్లు మన సింగరేణి కంపెనీ బి ఐ ఎఫ్ ఆర్ లోకి పోయిన సరే తిరిగి లాభాల్లోకి తీసుకొని రాగలరని తెలిపారు. ఈ ఏడాదికి మనం నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులు, ఇంకా మిగిలిన కాలంలో సాధించాల్సిన ఉత్పత్తి 160 లక్షల టన్నులు ఉందన్నారు. ఇది సాధ్యం కావాలంటే ఇకపై రోజుకు సింగరేణి మొత్తం మీద కనీసం 2.27 లక్షల టన్నులు ఉత్పత్తి 2.15 లక్షల టన్నుల రవాణా జరగాల్సి ఉందని తెలిపారు. విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడం కోసం నిర్మించిన 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు విజయవంతంగా ముందుకు పోతున్నాయని తెలిపారు. సింగరేణి చెల్లించే సుమారు 500 కోట్ల రూపాయల విద్యుత్ సగానికి పైగా ఇప్పుడు ఆదావుతుందని తెలిపారు. రెండవ దశలో మరో 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సింగరేణి అభివృద్ధి లక్ష్యంగా ఐక్యమత్యంతో ముందుకు పోతున్నామని చైర్మన్ బలరాం స్పష్టం చేశారు. అనంతరం ఉత్తమ అధికారులకు ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జీఎంలు అధికారులు ఉద్యోగులు కార్మికులు ప్రజలు విద్యార్థులు ప్రముఖులు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్‌కు సహకరిస్తే 60 లక్షలు ఆఫర్?

**- కొద్ది రోజులుగా జిల్లా కేంద్రంలో ప్రచారం**
**- సిండికేట్ కానివ్వమని మరో లీడర్ పట్టు**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం టౌన్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ పై గత కొద్ది రోజులుగా రకరకాలుగా ప్రచారం జరగడం చర్చనీయాంశంగా మారింది. మద్యం సిండికేట్ కు సహకరిస్తే సుమారు 60 లక్షలు బంపర్ ఆఫర్ చేసినట్లుగా ఆరోపణలు విమర్శలు ప్రచారం జరగడం గమనార్హం. అయితే మద్యం సిండికేట్ కి ఎర్ర పార్టీకి చెందిన ఒక లీడర్ దాదాపుగా కోటి 60 లక్షలు ఇస్తే ఓకే అన్నట్లుగా జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. మరో లీడర్ ఎట్టి పరిస్థితుల్లో సిండికేట్ కానివ్వను అన్నట్లుగా భీష్మించి కూర్చున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఇంకో లీడర్ సిండికేట్ దందాపై నిప్పులు చెరగడం గమనించాల్సిన విషయం. మరికొందరు జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులు లేకుండా నిర్మూలించాలని డిమాండ్ చేస్తు న్నారు. ఏది ఏమైనప్పటికీ మద్యం సిండికేట్ పేరు తెరపై కొచ్చి చర్చకు దారి తీయడం గమనార్హం. ఇది ఇలా ఉంటే సిండికేట్ దందా కొనసాగుతుందా అడ్డుకట్ట పడుతుందా చూడాలి మరి.

**సిండికేట్ వ్యవస్థ లేకుండా చూడాలి...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ వ్యవస్థ లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ డిమాండ్ చేశారు. మద్యం సిండికేట్ ద్వారా కొంతమంది జేబులు నిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఇది చాలా బాధాకరమన్నారు. సిండికేట్ వల్ల మద్యం ప్రియుల జేబులకు చిల్లు పడుతుందని పేర్కొన్నారు. ఒక ఎర్ర పార్టీ మద్యం సిండికేట్ కి లక్షల్లో డబ్బులు డిమాండ్ చేయడం విచారకరమన్నారు. బెల్ట్ షాపులు నడవకుండా సిండికేట్ లేకుండా ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు తీసుకోవాలని కోట శివశంకర్ డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ నిర్మాతలను స్ఫూర్తిగా తీసుకోవాలి


**- అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్**



**తెలంగాణ వీణ/మంచిర్యాల :** రాజ్యాంగ నిర్మాతలను ప్రతీ ఒక్కరూస్ఫూర్తి గా తీసుకోవాలనీ అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి అన్నారు... శు క్రవారంమంచిర్యాల,నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల లో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొనిత్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పౌరుల హక్కుల సమాహారాన్నే పుస్తక రూపంలో రాజ్యాంగం అని అన్నారు.భారతీయులకు రాజ్యాంగం1947 ఆగస్ట్ 29న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా రాజ్యాంగాన్ని రాసే డ్రాఫ్ట్ కమిటీ సూచన మేరకు నవంబర్ 26ని మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఆ తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలోకి వచ్చి చరిత్రాత్మక రోజని, భారత్ లోని ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం వచ్చిందనీ. తాము ఎవరు, తాము ఎక్కడున్నారు, తమ దేశం ఏది? తాము ఏం చేస్తారు. ఇలా అన్ని ప్రశ్నలకు ఆన్సర్ రాజ్యాంగంలో అత్యంత స్పష్టంగా ఉందన్నారు మన చట్టాలన్నింటికీ రాజ్యాంగంలో సమాధానం ఉంది. 1950 జనవరి 26 నుంచి రాష్ట్రపతి ప్రధాన పౌరుడిగా భారత దేశ పాలన మొదలైంది. భారత దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా రూపు దిద్దు కోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో , అంజనిపుత్ర ఎస్టేట్ఎగ్జిక్యూటవ్ డైరెక్టర్లు కిషన్, సంతోష్, డైరక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

## జోనల్ ఆర్పిఎఫ్ శిక్షణ కేంద్రంలో రిటైర్డ్ ఆఫీసర్లు, సభార్డినేట్స్ కోసం వసతి మిస్ కాంప్లెక్స్ ప్రారంభించిన ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీస్ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్

**తెలంగాణ వీణ/తార్నాక:** మౌలాలిలోని జోనల్ ఆర్పిఎఫ్ శిక్షణ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రిటైర్డ్ ఆఫీసర్లు, సబార్డినేట్ అధికారుల కోసం ఏర్పాటు చేసిన వసతి మిస్ కాంప్లెక్స్ ను ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్( ఐజీ....పిసిఎస్), సెక్యూరిటీ కమిషనర్ అనూప్ కుమార్ శుక్ల, సెక్యూరిటీ కమిషనర్ ట్రైనింగ్ సెంటర్ మౌలాలి రాజగోపాల్ రెడ్డి తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. రిటైర్డ్ ఆఫీసర్లు అండ్, సబార్డినేట్ ఆఫీసర్ల కోసం రెండు ఎయిర్ కండిషన్డ్ సూట్లు, రిటైర్డ్ ఆఫీసర్ల కోసం రెండు చక్కగా అమర్చిన సూట్లు మరియు 30 మంది సబార్డినేట్ ఆఫీసర్ల కోసం 07 అమర్చిన గదులు అటాచ్డ్ బాత్ మరియు సోలార్ హాట్ వాటర్, వైఫై, 30 కెపాసిటీ మెస్, షటిల్ కోర్ట్ మొదలైన సదుపాయాలను అందులో ఏర్పాటు చేశారు. నెమళ్లతో చుట్టుముట్టబడిన చాలా మంచి వాతావరణంతో. సౌకర్యంలో సబార్డినేట్ వసతి మిస్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.





## పలు కాలనీలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ కురుమ నగర్ ,ఉప్పల్ హిల్స్ ,డి సి యమ్ .అడ్డా ఉప్పల్ ,ఉప్పల్ తోపుడు బండ్ల సంఘము అద్వర్యం లో ,శాంతి నగర్ ,న్యూ శాంతి నగర్ న్యూ విజయ్ పూరి కాలనీ ,సాయిరాం కాలనీ ,హనుమ సాయి నగర్ ,ఉప్పల్ రింగ్ రోడ్డు ఆటో స్టాండ్ ,వెంకటేశ్వర కాలనీ ,ఓల్డ్ భారత్ నగర్ ,హనుమాన్ నగర్ ,న్యూ భరత్ నగర్ పేస్ 2,సౌత్ స్వరూప్ నగర్ ,శేషసాయి నగర్ నందు జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమలలో ముఖ్య అతిధిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అరుంధతియ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గాంధీనగర్ ఉప్పల్ నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధ్యక్షుడు సిలువేరు నరసింహ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి మనందరికి అందించాడు ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది ఎన్నడు అంబేద్కర్‌ని మరవద్దు అలాగే సంఘంలో ప్రతి మనిషి బాధ్యతగా ఉండాలి బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి మనకు స్వేచ్ఛనిచ్చాడు వారిని నేటి సమాజం ఒకే కులానికి పరిమితమైందని ముద్రవేశారు అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించి నేటి సమాజంలో రాజకీయ వ్యక్తులు ఎమ్మెల్యేలు ఎంపీలుగా స్వేచ్ఛగా పరిపాలిస్తున్నారంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ వేసిన భిక్ష అని సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్ర బాలరాజు కొనియాడారు ఇందులో పాల్గొన్నవారు ఉపాధ్యక్షులు సుక్క నాగయ్య యాదగిరి గౌడ్ మేకల కృష్ణ సుక్క లక్ష్మణ్ ఎర్ర శ్రీనివాస్ ఎర్రబాబు బాకరం శ్రీనివాస్ మైస గల సురేష్ రామదాసు నాగోల్ రమేష్ సుక్క జీవన్ సిలువేరు రాజేందర్ సుక్క కిషోర్ ఎర్ర వంశీ యాదయ్య స్వామి అరుణ్ శివ బాబు ఇందులో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేశారు అలాగే రాజ్యాంగ పీఠికను అందరి ముందు ప్రదర్శించి ప్రతిజ్ఞ చేయించి భారత రాజ్యాంగాన్ని ఎప్పటికప్పుడు కాపాడాలని కొందరు కొనియాడారు సంఘం పట్ల గౌరవం ఎప్పటికప్పుడు అంకితభావంతో ఉండాలని పలువురు తెలియజేశారు.

## గణతంత్ర దినోత్సవ సంబరంలో కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ సర్కిల్ ఆఫీస్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం చిల్కానగర్ డివిజన్లోని కార్పొరేటర్ వార్డ్ కార్యాలయం లో,చిల్కానగర్ చౌరస్తాలో, డివిజన్లోని చిల్కానగర్ అంబేద్కర్ నగర్, ప్రభుత్వ పాఠశాలల్లో, బ్యాంక్ కాలనీ వార్డ్ కార్యాలయంలో, రాఘవేంద్ర నగర్, సాయిరాం నగర్, కుమ్మరి కుంట,న్యూ రాంనగర్, ఇందిరానగర్ గణేష్ నగర్, పలు ఆటో యూనియన్, ఉప్పల్ చౌరస్తా లోని ప్రైవేట్ కార్ డ్రైవర్ అసోసియేషన్ పెయింటర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొని జండా అవిష్కరణ చేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , అనంతరం పిల్లలకు నోటు పుస్తకాలు మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధికారులు టీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, పలు కాలనీల అసోసియేషన్ అదక్ష్యకార్యదర్శులు వారి అసోసియేషన్ సభ్యులు ,సీనియర్ సిటిజన్లో మొదలగువారు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం టౌన్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ గాంధీ చిత్రప టాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. తరువాత మద్దెల శివకుమార్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు మరువలేనని వారందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిమ్మలగూడెం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ బండి రమేష్ ఎంతో కృషి చేశారని ఆయన సేవలు అభినందనీయమన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలు గా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ఆచార్య డాక్టర్ మద్దెల స్వయంగా తన సౌజన్యంతో అతిథుల చేతులమీదుగా అందజేశారు. చివరగా అందరికీ స్వీట్లు మిఠాయిలు చాక్లెట్లు బిస్కెట్లు పండ్లు పంచిపెట్టారు. ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ బండి రమేష్ పంచాయతీ సెక్రెటరీ ఇజహేద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎంపీటీసీ సభ్యులు మూడు గణేష్ ఉప సర్పంచ్ రాఘవులు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ టి.రజిత వైస్ చైర్మన్ బండి రమేష్ సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్ వార్డు సభ్యులు చిట్టెమ్మ వెంకటరమణ అంగన్వాడీ టీచర్ ప్రమీల ఆశా వర్కర్ సరోజవిద్యుత్ సబ్ ఇంజనీర్ విజయసాయి ఉన్నత విద్యావంతుడు వంశీ గ్రామ పెద్దలు బడుగు నాగేశ్వరరావు బండి వెంకన్న ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్ లావణ్య భువనేశ్వరి యూత్ సభ్యులు తుంపూరి నరేష్ స్వామి తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బహుమతుల దాత యుగేందర్ తో కలిసి విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందని.ఆరు లక్షలకు పైగా స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన తర్వాతే స్వాతంత్రం వచ్చిందని. రెండు సంవత్సరాల 11 నెలలు కుటుంబాన్ని లెక్కచేయకుండా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు ఉద్యోగ అవకాశాలు ముఖ్యంగా ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని.స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గట్టకల్లా రవి, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రాములు,శంకరప్ప, క్రీడా ఉపాధ్యాయులు తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణకు అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి

### - ఓయూ విద్యార్థి సంఘాలు



**తెలంగాణ వీణ/ఓయూ:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహావిష్కరణ కు అడ్డంకులు సృష్టిస్తున్న హెచ్ఎండిఏ మరియు పోలీసు పోలీసుల పై ప్రభుత్వం స్పందించి అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకొని విగ్రహావిష్కరణ జరిగే విధంగా చూడాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భూమిలో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఆ తీర్మానం మేరకు గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు పనులు కొనసాగుతున్నాయి ఆ క్రమంలో కొంతమంది గద్దర్ అంటే గిట్టని వ్యక్తులు హెచ్ఎండిఏ అధికారులు, పోలీసులు గద్దర్ విగ్రహావిష్కరణను అడ్డుకుంటున్నారు కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకొని విగ్రహావిష్కరణను జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మీడియా సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు నెల్లి సత్య , నామ సైదులు, లెనిన్, దివాకర్, నాగేందర్, సునీల్, రాఘవేందర్, బసవరాజు, వెంకటేష్, రణదిర్, వీరన్న. రవి తదతరులు పాల్గోన్నారు.

## మన రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శం

### - జేసీఎన్ సంస్థల అదినేత మున్నంగి కిరణ్ రెడ్డి



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** ఎందరో మహనీయుల పోరాటంతో భారతావనికి స్వాతంత్ర్యం వచ్చిందని జేసీఎన్ సంస్థల అధినేత మున్నంగి కిరణ్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సుభాష్ నగర్ లోని హ్యాపీ లెర్నింగ్ ప్లే స్కూల్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కిరణ్ రెడ్డి మట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి ముందే 1946లో రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని, 1946 నవంబరు 26న ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించగా 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వస్తున్నట్టు ప్రకటించారన్నారు. ఆ రోజునే ప్రతీ ఏటా గణతంత్ర దినోత్సవంగా జరుపుకొంటున్నామని గుర్తు చేశారు. అంబేద్కర్ లాంటి మహనీయుల ఆదర్శాలు, ఆకాంక్షల నుంచి మన రాజ్యాంగం ఊపిరి పోసుకుందన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనకు మహోన్నత ప్రజాస్వామ్యం, మహోజ్వలమైన చరిత్ర ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హరిదేవ్ సింగ్, అమృత్ సింగ్, పల్లాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్ 21వ డివిజన్ కాశిబుగ్గ ప్రాంతంలోని తిలక్ రోడ్డులో బెతేస్థ బాప్టిస్ట్ చర్చి లోతుకుంటలో డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా శుక్రవారం బెతేస్థ బాప్టిస్ట్ చర్చి లోతుకుంటలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు తదితనంతరం దేశ రాజ్యాంగ కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం ముందు వరుసలో ఉండడానికి కాంగ్రెస్ నాయకులు ప్రధానులు ఎంతో కృషి చేశారు భారత రాజ్యాంగం అమలు అందరూ కృషి చేయాలి. బెతేస్థ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి చిన్నపెల్లి రాజు అపర్ణ,సంఘ ప్రెసిడెంట్ కోడమంజుల శేఖర్ సంఘ సెక్రెటరీ దౌడు సంపత్ ట్రెజరర్ గణిపాక అనిల్ ఉపాధ్యక్షులు సి, బోయాజ్ జాయింట్ ట్రేజరర్ తూడి సునీల్ భాస్కర్ ప్రవీణ్ సందీప్ రమేష్ పార్టీ నాయకులు జి,రాజు విజయ్ రవళి షేక్ ఫరీదా ఎండి బాబా గోల్కొండ వెంకటేశ్వర్లు సంఘ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.. - నేటి మన గణతంత్ర దినోత్సవ సంబరం: ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా ఉప్పల్ నియోజకవర్గం లోని పలు డివిజన్లు ఉప్పల్ హనుమ సాయి నగర్ ,సర్కిల్ ఆఫిస్,మల్లాపుర్ ఎలిఫెంట్ సర్కిల్,రాములవారి గుడి ఆశోక్ నగర్, కాప్రా మున్సిపల్ ఆఫిస్ ,ఈసీయేల్ రోడ్ ,నాచారం రోడ్,ఆటో యూనియన్ కాలనీ,హబ్సిగుడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ,కాలనీలలో గణతంత్ర దినోత్సవం వేడుకలతో పాల్గొని జండా అవిష్కరణ చేసిన గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## విశ్వహిందూ పరిషత్ సౌత్ ఇండియా ఇన్చార్జ్ కోటేశ్వర శర్మను కలిసిన మార్నేని ఫణిందర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అయోధ్య బాల రామ దర్శనం సందర్భంగా కోటేశ్వర శర్మ విశ్వహిందు పరిషత్ సౌత్ ఇండియా ఇంచార్జి అల్ ఇండియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ని అయోధ్య నగరి రాంలాలలో కలవడం జరిగింది నాయని బుచ్చిరెడ్డి మర్నేని ఫనీందర్ శివ శంకర్ గాజుల జాంగా రెడ్డి , లక్ష్మీనారాయణ సత్యనారాయణలు పాల్గొన్నారు.

## నల్లమలలో రెపరెప లాడిన మువ్వన్నెల జెండా



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** 75వ ఘణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లమలలో మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. మంగళవారం అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయంలో ఆర్?డీఓ గోపిరాం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.వంశీ కృష్ణ , వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సెక్రెటరీ నర్సింహులు, ప్రెస్‌క్లబ్‌లో సీనియర్? రిపోర్టర్ బండారు శ్రీనువాసులు తో పాటు వివిద కార్యాలయాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. మున్సిపల్ ఛైర్మెన్ నర్సింహ్మా గౌడ్, ఉమా మహేశ్వర ఆలయ ఛైర్మెన్? కందూరు సుధాకర్, నేతలు గోపాల్ రెడ్డి, రామనాథం, సీఎం రెడ్డి, చంద్ర మోహన్‌లున్నారు.

## తార్నాకలో నమో నవ్ మత్ దాత సమ్మేళనం

తెలంగాణ వీణ/తార్నాక: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని సికింద్రాబాద్ నియోజక వర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం తార్నాకలో నమో నవ్ మత్ దాత( నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు) సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోఢీ వర్చువల్ గా మాట్లాడుతూ యువత ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా మోఢీ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. యువతకు బంగారు భవిష్యత్ను ఇవ్వడానికి మోఢీ గ్యారెంటీ ఇస్తున్నానని పేర్కొన్నారు. కావునా నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లందరూ దేశాభివృద్ధి కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 5 వేలకు పైగా ప్రదేశాల్లో నవ ఓటర్ల సమ్మేళనం కార్యక్రమం జరుగుతందన్నారు. గత తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు. ఉద్యోగాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు పెద్ద ఎత్తున చేపట్టారని వివరించారు. యువ వోటర్లంతా వచ్చే ఎన్నికల్లో మోఢీ నాయకత్వాన్ని బలపరచాలనీ కోరారు. ఈ కార్యక్రమలో బిజేపి నాయకులు వెంకటేష్ గౌడ్, వీరన్న, బండ శివారెడ్డి, యువమోర్చా నాయకులు అయ్యప్పరెడ్డి, చరణ్, రాజు నేత, భరత్, హర్షిత, శివాజి, గంగా, ఉపేందర్, లడ్డు, అరవింద్, శ్రీనాధ్, సాయి, శ్రీకాంత్, రోహన్, ప్రభు, ఆశ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/నిడదవోలు:** రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఇంజె శేఖర్ ఇంటి దగ్గర జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధి గా విచ్చేసిన గాలి రాఘవయ్య జెండా ఆవిష్కరణ చేసిన పిదప ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని జాతీయ పతాకాన్ని గౌరవించాలని క్లబ్ సభ్యులకు మరియు విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గుంపుల వెంకటేశ్వరరావు,క్లబ్ అడ్వైసర్ ఇంజె శేఖర్ ,మెంటార్ పెచ్చేటి ఫణి సింహ,,వైస్ ప్రెసిడెంట్. గుబ్బల సత్య ప్రసాద్,క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ రాచర్ల చైతన్య , పాస్ట్ ప్రెసిడెంట్ ఇంజె జాన్సి రాణి,క్లబ్ సభ్యులు మురళి,ఎల్లే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగిరేసిన కాంగ్రెస్ నాయకులు కేఆర్ కృష్ణమూర్తి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43వ డివిజన్ పెన్షన్ పూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 75వ గణతంత్ర దినోత్సవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు జాతీయ జెండా ఎగిరేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఆర్ కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్ బాబా భాయ్ సుధాకర్ అరుణ సత్తి రెడ్డి కైత రాజు అచీత్ కోమెరెల్లి యాదవ్ వర్ధన్నపేట యూత్ అధ్యక్షుడు సతీషతోపాటు పాల్గొన్నారు.

## ప్రశాంతి నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం టౌన్:**చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయతీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సర్పంచ్ బానోత్ పద్మ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ మూడు రంగుల కలయికలో ఉన్నటువంటి జాతీయ జెండా లాగా ప్రజలందరూ కుల మతాలకతీతంగా అందరూ ఒక్కటై కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు. మన పంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘు బాబు వార్డు మెంబర్లు విజయలక్ష్మి శ్రావణి వీణప్రియ లక్ష్మీ కమల కో ఆప్షన్ నెంబర్లు గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** మండల పరిషత్ కార్యాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు బొండాడ మోహిని వెంకన్నబాబు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు. ఆమె మాట్లాడుతూ గణతంత్ర దేశముగా రూపొందిన విధానం భారత రాజ్యాంగం రూపొందించడంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి రాజ్యాంగం మనకు కల్పించిన ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ, మానవత్వం సరోజనిక ఓటు హక్కు, విధులు, ఆదేశ సూత్రాలు, అధికారాలను మొదలగు వాటి గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్ లోని సర్వే ఆఫ్ ఇండియా, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామా పెద్దలు దుబ్బ నర్సింహా రెడ్డి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ నరసింహ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి టీపీసీసీ ప్రతినిది తౌఫీక్ మాజీ కౌన్సలర్ కంది ఆగి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్, బజారు జగన్నాథ్ గౌడ్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి,ఈగ అంజయ్య ఆఘం రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ రఫీక్ ,ప్రకాష్ రెడ్డి బ్లాక్ మహిళా కాంగ్రెస్ నాయకులు అమరేశ్వరి,దేవి రెడ్డి, సుశీల, రేణుక అనిత,విజయ,కవిత, సురేష్ గుప్తా ఉపేందర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, దేవిరెడ్డి, పాషికంటి నాగరాజు,రాంరెడ్డి, అల్వాల భాస్కర్, అలుగుల అనీల్ కుమార్, రాజేందర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,రత్నం,శ్రీనివాస్,సురేష్, మశెట్టి రాఘవేంద్ర, వెంకటేష్ గౌడ్, అన్వర్, మంద సుమన్ రెడ్డి,మారేష్,అన్వర్ పాషా ,కంచమిది శ్రీనివాస్, సుధాకర్, పూజారి హనుమంతు, మంద మురళీకృష్ణ రెడ్డి, అస్లాం, బూత్కురి రాజు, భాస్కర్ రెడ్డి, అకిటి ఆగం రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, చెంద్రశేకర్ రెడ్డి (చిన్నా), మినపెల్లి కిషోర్,ప్రశాంత్ రెడ్డి , నవీన్,బచ్చరాం,శరత్, బాబీ, పాలడుగు లక్ష్మణ్, ఢిల్లీ చెంద్రశేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, తైసీన్ పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో భారతదేశం గుర్తింపు గౌరవం పొందడం వెనుక రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటుచేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కృషి




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** మరవకూడదని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితమై పని చేయాలని పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి కోరారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణంలోని అమరధామంలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వివిధ మతాల వర్గాల కులాల వారు ఐక్యతతో గౌరవించేది మన రాజ్యాంగాన్ని అని రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ పనిచేస్తారని అన్నారు భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు గౌరవం మన రాజ్యాంగానికి ఉందని అటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీజీల కృషి మరవకూడదని వారి ఆశయాల సాధన కోసం పునరంకితమై ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన కోరారు.తెలంగాణ ప్రాంత విముక్తి కోసం పోరాడి బలిదానాలు చేసుకున్న వారి త్యాగాలు మరువకూడదని వారి స్ఫూర్తితో వారి త్యాగాలు గుర్తు చేసుకుంటూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వైస్ చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ శేషాజంనేయస్వామి, జడ్పిటిసి మచ్చ స్వర్ణలత జీవన్,కౌన్సిలర్ పంచగిరి జయమ్మ పట్టణ యూత్ అధ్యక్షుడు మచ్చ సుమన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి చంద్రమౌళి లక్కం వసంత శంకర్ ఒంటేరు రామ్మూర్తి రాంచందర్ గుడెల్లి సదన్ కుమార్ కొలుగూరి రాజేశ్వరరావు మాజీ జెడ్పీటీసీ పాడి కల్పన ప్రతాప్ రెడ్డి మేరుగు శ్రీశైలం పబ్బా శ్రీనివాస్ బొచ్చు మోహన్ గొట్టె రమేష్ ఎండి రంజాన్ ఆలీ బొచ్చు రూపచందర్ మంద నాగరాజు 4వ వార్డు అధ్యక్షుడు బొచ్చు కుమార్ మహరాజ్ జెరుపోతుల గోపి గడ్డం చిరంజీవి పసుల శ్రీనివాస్ కౌన్సిలర్లు రజినీ నవీన్ రాజు మాజీ డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

**- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎందరో




త్యాగధనుల ఫలితం నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా విధులనునిర్వర్తించాలని అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థగా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య, ఇల్లందు డీఎస్పీ రమణ మూర్తి, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఐలు, ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రభుత్వ విలీనంపై దృష్టి పెట్టండి

**- 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలో సీఎం రేవంత్ రెడ్డిని కోరిన టీజేఎంయూ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** నర్సంపేట రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియపై వెంటనే దృష్టి పెట్టి పరిష్కరించవలసిందిగా ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు కోరారు. నర్సంపేట డిపోలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవంలో వేణు పాల్గొని మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో గెలవడం కోసం ఆర్టీసీ విలీనాన్ని హడావుడిగా ఆర్భాటంగా ప్రకటించి అసంపూర్తిగా వదిలేసిన ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియను సత్వరమే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం జారీ చేసే అపాయిమెంట్ డేట్ సర్క్యులర్ తో సంపూర్ణం చేయవలసిందిగా వేణు సీఎం రేవంత్ రెడ్డికి విజప్తి చేశారు పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో కార్మికులు పడరాని పాట్లు పడ్డారని ఒక్క రూపాయి జీతం పెంచకున్నా ఆర్టీసీ కార్మికులు సంస్థ రాబడికి నిరంతరం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ ప్రయాణం విజయవంతం కోసం ప్రతి డ్రైవర్ కండక్టర్ కష్టపడుతున్నారని ఆయన అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి రేవంత్ రెడ్డి సీఎం కావాలి అని యావత్తు ఆర్టీసీ కార్మికుల కోరిక నెరవేరిందని వేణు సంతోషాన్ని వెలిబుచ్చారు ఇప్పుడు ఆర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసే శుభవార్త సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు ప్రకటన చేస్తారని ఆర్టీసీ కార్మికులు ప్రతి రోజు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు కావున తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేసే నియామక తేదీని ప్రకటించి 43 వేల మంది కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపాలని తద్వారా కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులు జీవితాంతం ఋణపడి ఉంటారని వేణు అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**- జెండాను ఆవిష్కరించిన కెవి రంగా కిరణ్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం టౌన్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం రిపబ్లిక్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ భారత రాజ్యాంగాన్ని నిర్మించుకొని దానిని 1950 జనవరి 26 నుండి అమలు చేసుకోవడం జరిగిందని ఆరోజు నుండి దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, రాయుడు నాగేశ్వరరావు, చింతలచెరువు శ్రీనివాస్ రావు, పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్ము వంశీ, మహిపురి ప్రభాకర్, రాజేష్ నాయక్, జల్లారపు శ్రీనివాస్, పైడిపాటి రవీందర్, కటికల రంజిత్, అధిమొల రాములు, గంధం నాగేంద్ర ప్రసాద్, బడే రమేష్, స్వప్న, రాపాక రమేష్, అలువాల సందీప్, బట్టు శివ, నర్సుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ చేతుల మీదుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




**తెలంగాణ వీణ/ములుగు :** గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఈరోజు వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో వాజేడు వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక సీఐ బండారి కుమార్ గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్ఐ అశోక్, వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు, వెంకటాపురం, వాజేడు మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రకళ, అధ్యక్షులు రాగం సాంబశివరావు, వలుస రమేష్, ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు, ఉపాధ్యక్షులు మాటూరి సతీష్, కుప్ప సాంబశివరావు, బంధ రవి, బన్నీ, చిట్యాల రవి, రంజిత్ ,అశోక్, వంకాయల రాము, చెన్నం రాజు, ప్రసాద్, వేల్పుల కిషోర్, తదితర ఫోటోగ్రాఫర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జాతీయ జెండా పోల్‌కు విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యవకులు మృతి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బోడ అంకిత్ కుమార్ ల్యాడ విజయ్, బోడ కళ్యాణ్ చక్రి లు జాతీయ జెండా పోలు కరెంట్ తీగలకు తాకి ప్రమాదం లో గాయపడగా బోడ అంకిత్ కుమార్, ల్యాడ విజయ్ లు మరణించగా కళ్యాణ్ చక్రి స్వల్ప గాయాలు కావడం తో వారిని ములుగు జిల్లా హాస్పటల్ కు తరలించగా హుటాహుటిన హస్పట్లకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియ తో పాటు తక్షణ సహాయం 10 వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ వేడుకలు జరిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఘటన దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గాయపడిన కల్యాణి చక్రి కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# జొకోకు షాక్



మెల్‌బోర్న్: సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌లో అతిపెద్ద సంచలనం నమోదైంది. పురుషుల సింగిల్స్‌లో అందరికంటే ఎక్కువ (24) టైటిల్స్ గెలిచిన ప్రపంచ నంబర్‌వన్ జొకోవిచ్‌కు సెమీఫైనల్లో షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో టాప్ సీడ్ జొకోవిచ్ 1-6, 2-6, 7-6 (8/6), 3-6తో నాలుగో సీడ్ సిన్నెర్ చేతిలో ఓడాడు.గతంలో పది సార్లు ఆస్ట్రేలియా ఓపెన్ సెమీస్ ఆడి.. అన్నింట్లోనూ టైటిల్ గెలిచిన జొకో.. ఈ మ్యాచ్‌లో అదే స్థాయి ప్రదర్శన కనబర్చలేకపోయాడు. మూడున్నర గంటల పాటు సాగిన పోరులో 54 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. మరో సెమీస్‌లో మెద్వెదెవ్ 5-7, 3-6, 7-6 (7/4), 7-6 (7/5), 6-3తో జ్వెరెవ్‌పై గెలిచాడు. శనివారం మహిళల సింగిల్స్ ఫైనల్లో జెంగ్‌తో సబలెంక తలపడనుండగా.. ఆదివారం మెద్వెదెవ్, సిన్నెర మధ్య తుదిపోరు జరగనుంది.

# మరోసారి కోహ్లీకి ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లికి అరుదైన గౌరవం లభించింది. 2023 సంవత్సరానికిగానూ విరాట్ ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. గతంలో కూడా కోహ్లి మూడు సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. ఇదే క్రమంలో నాలుగు సార్లు ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. కాగా, కోహ్లికి ఇది ఓవరాల్‌గా పదో ఐసిసి పురస్కారం కావడం విశేషం. 2012- ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2017-ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2017-ఐసిసి క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2018-ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2018-ఐసిసి టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2018-ఐసిసి క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు. 2010 నుంచి 2019- ఐసిసి దశాబ్ధపు ఉత్తమ వన్డే క్రికెటర్ అవార్డు. 2010 నుంచి 2019- ఐసిసి దశాబ్ధపు ఉత్తమ క్రికెటర్ అవార్డు. 2019-ఐసిసి స్పిరిట్ ఆఫ్ ది క్రికెట్ అవార్డు. 2023-ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు.

## ఓటమెరుగని వీరుడికి షాకిచ్చిన ఇటలీ కెరటం.. ఆ దేశపు తొలి ఆటగాడిగా రికార్డు



ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరో సంచలనం. వరల్డ్ నంబర్ 1 నొవాక్ జకోవిచ్‌కు ఊహించని షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో డిఫెండింగ్ చాంపియన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. మెల్‌బోర్న్ పార్క్‌లో హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్‌లో 6-1,6-2,6-7(6-8),6-3తో సిన్నర్ గెలుపొందాడు. ఒదాంతో, ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెర్బియా స్టార్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. సిన్నర్ దెబ్బతో 2,195 రోజుల తర్వాత జకో తొలి ఓటమి చవిచూశాడు. 10 సార్లు చాంపియన్ అయిన జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లోనే వెనుదిరగడం ఇది మొదటిసారి కాగా.. ఈ టోర్నీ చరిత్రలో ఫైనల్ చేరిన తొలి ఇటలీ ఆటగాడిగా 22 ఏండ్ల సిన్నర్ చరిత్ర సృష్టించాడు.

# తన్మయ్ తాండవం



**హైదరాబాద్,ఆట ప్రతినిధి:** యువ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (160 బంతుల్లో 323 బ్యాటింగ్‌బీ 33 ఫోర్లు, 21 సిక్సర్లు) రికార్డు ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా అరుణాచల్ ప్రదేశ్‌తో శుక్రవారం ప్రారంభమైన రంజీట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో హైదరాబాద్ కొండంత స్కోరు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన అరుణాచల్ ప్రదేశ్ 172 పరుగులకు ఆలౌటైంది. మన బౌలర్లలో చామా మిలింద్, కార్తికేయ చెరో 3 వికెట్లు పడగొట్టారు.అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 529 పరుగులు చేసింది. తన్మయ్ ట్రిపుల్ సెంచరీతో చెలరేగితే.. కెప్టెన్ రాహుల్ సింగ్ (105 బంతుల్లో 185బీ 26 ఫోర్లు, 3 సిక్సర్లు) తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. అరుణాచల్ బౌలర్ల అనుభవ రాహిత్యాన్ని సొమ్ము చేసుకున్న హైదరాబాద్.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో పలు రికార్డులు తిరగ రాసింది. ప్లేట్ గ్రూప్‌లో ఆడిన గత మూడు మ్యాచ్‌ల్లోనూ ఇన్నింగ్స్ విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేసుకున్న హైదరాబాద్ ఇప్పుడు మరో విజయానికి రాచబాట సిద్ధం చేసింది.

# మూడేండ్లుగా ఆమెతో ప్రేమలో.. వారించినా వెనక్కి తగ్గని షోయబ్ మాలిక్..!

పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ మూడో పెండ్లితో వార్తల్లో విషయం తెలిసిందే. టీవీ నటి, మోడల్ అయిన సనా జావేద్‌ను జనవరి 22న షోయబ్ మనువాడాడు. అయితే.. వీళ్లిద్దరికీ ముందు నుంచే పరిచయం ఉందని, ఇద్దరూ మూడేండ్లుగా ప్రేమలో ఉన్నారనే వార్తలు పాకిస్థాన్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. షోయమ్ మాలిక్‌తో పెండ్లికి మూడు నెలల ముందే సనా తన భర్త ఉమైర్ జస్వాల్‌కు విడాకులు ఇచ్చిందని ఆ దేశానికి చెందిన సమా టీవీ అనే టీవీ చానెల్‌లో ప్రసారమైన ఒక పోడ్‌కాస్ట్ వెల్లడించింది.అంతేకాదు షోయబ్‌ను ఎప్పుడు షోకు పిలిచినా అతడు సనా ఉండాల్సిందేనని పట్టుపట్టేవాడని తెలిపింది. 'సనా, షోయబ్ మధ్య మూడేండ్లుగా ప్రేమ వ్యవహారం నడిచింది. ఈ విషయం సనా మొదటి భర్త జస్వాల్‌కు కూడా తెలియదు. సానియా మిర్జాతో పాటు షోయబ్ మాలిక్ కుటుంబసభ్యులకు కూడా నిరుడే ఈ విషయం తెలుసు. సనాతో ప్రేమ వ్యవహారానికి ముగింపు పలకాలని ఇంట్లోవాళ్లు ఎంత చెప్పినా షోయబ్ మాత్రం వెనక్కి తగ్గలేదు' అని సమా టీవీ పోడ్‌కాస్ట్ ప్రొడ్యూసర్ వెల్లడించాడు.



## తొలి టెస్టుపై పట్టు బిగిస్తున్న భారత్.. కీలక ఆధిక్యం దిశగా రోహిత్ సేన..

భారత్ - ఇంగ్లండ్ మధ్య ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పట్టుబిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 246 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్.. ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ జోరు చూపిస్తున్నది. రెండో రోజు టీ విరామానికి భారత్.. 5 వికెట్లు కోల్పోయి 309 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా (68 బంతుల్లో 45 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు)తో పాటు కోన శ్రీకర్ భరత్ (37 బంతుల్లో 9 నాటౌట్)లు ఆడుతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఆధిక్యం 63 పరుగులుగా ఉంది.రెండో రోజు 119-1 వద్ద ఆట ఆరంభించిన భారత్ లంచ్ సమయానికి 50 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. లంచ్ తర్వాత శ్రేయస్ అయ్యర్ (35) వికెట్ కోల్పోయిన రోహిత్ సేన.. ఇంగ్లండ్ స్కోరును దాటేయడంతో పాటు ఆధిక్యాన్ని దక్కించుకుని ముందుకు సాగుతున్నది. అర్థ సెంచరీ తర్వాత కెఎల్ రాహుల్ (86).. 14 పరుగుల తేడాతో టెస్టులలో 9వ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు.



## ఫైనల్లో మెద్వెదేవ్.. ఓడినా ఆకట్టుకున్న జర్మనీ స్టార్



రష్యా టెన్నిస్ సంచలనం డానిల్ మెద్వెదేవ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శుక్రవారం హరాహెూరీగా జరిగిన రెండో సెమీఫైనల్లో అలెగ్జాండర్ జ్వరెవ్‌పై గెలుపొందాడు. మొదటి రెండు సెట్లు కోల్పోయిన మెద్వెదేవ్ విజేతగా నిలవడం విశేషం. నాలుగు గంటల 18 నిమిషాల పాటు సాగిన మారథాన్ మ్యాచ్‌లో జ్వరెవ్‌కు చెక్ పెట్టిన అతడు.. ఇటలీ యంగ్‌స్టర్ జన్నిక్ సిన్నర్‌తో టైటిల్ పోరుకు సిద్ధమయ్యాడు. సిన్నర్, మెద్వెదేవ్‌లు ఒక్కసారి కూడా ఆస్ట్రేలియన్ ట్రోఫీ గెలవలేదు. దాంతో, ఈసారి కొత్త చాంపియన్‌ను చూసే చాన్స్ దక్కింది.

## మూడో పెండ్లి చేసుకున్న మాలిక్‌కు కొత్త చిక్కులు.. ఆ 3తో మూడినట్టేనా..!

ఇటీవలే మూడో పెండ్లి చేసుకున్న పాకిస్తాన్ వెటరన్ ఆల్ రౌండర్ షోయభ్ మాలిక్ చిక్కుల్లో పడ్డాడు. పెళ్లైన మరుసటి రోజే బంగ్లాదేశ్‌లో జరుగుతున్న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)లో ఆడేందుకు వెళ్లిన అతడిపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీపీఎల్‌లో ఫార్చ్యూన్ బరిషల్ తరఫున ఆడిన మాలిక్.. ఖుల్నా టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా మూడు నోబాల్స్ వేయడం అనుమానాలకు తావిస్తోంది. ఈ ఆరోపణలతో ఫార్చ్యూన్ జట్టు మాలిక్ బీపీఎల్ కాంట్రాక్టును రద్దు చేయడం గమనార్హం.ఖుల్నా టైగర్స్‌తో మ్యాచ్‌లో భాగంగా నాలుగో ఓవర్ వేసిన మాలిక్.. ఆ ఓవర్లో వరుసగా మూడు నోబాల్స్ వేశాడు. ఈ ఓవర్లో 18 పరుగులొచ్చాయి. అయితే స్పిన్నర్లు నోబాల్స్ వేయడం వింతేమీ కాకపోయినా వరుసగా మూడుసార్లు నోబాల్స్ విసరడం అనుమానాలను



రేకెత్తించింది. అదీగాక 41 ఏండ్ల మాలిక్‌కు అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఫ్రాంచైజీ లీగ్‌లలో ఆడిన అనుభవం పుష్కలంగా ఉన్నప్పటికీ వరుసగా మూడు నోబాల్స్ వేయడంతో ఇది కచ్చితంగా ఫిక్సింగేనని ఆరోపణలు వస్తున్నాయి.

## రవితేజ ఈగల్ నుంచి మూడో సాంగ్ రిలీజ్




టాలీవుడ్ హీరో రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2024 ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. ఇవాళ మాస్ మహారాజా రవితేజ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూడో సాంగ్‌ను కూడా లాంఛ్ చేశారు. ఈ పాటను కంపోజిషన్‌లో జార్జినా మాథ్యూ స్వయంగా రాసి పాడారు. ఈగల్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు, స్టైలిష్ లుక్, ట్రైలర్ అప్‌డేట్ లుక్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. విషం మింగుతాను.. విశ్వం తిరుగుతాను.. ఊపిరి ఊదుతాను.. కాపలా అవుతాను.. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ సాగే డైలాగ్స్ తో కట్ చేసిన ఈగల్ ట్రైలర్.. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ రవితేజ లాంగ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని.. ముందున్న టేబుల్‌పై మోడ్రన్ గన్స్ కనిపిస్తూ.. మరోవైపు మంటలు చెలరేగుతున్న ఓ ఇంటి ముందు పిస్టోల్ పట్టుకుని ఉన్న కాన్సెప్ట్ పోస్టర్ ఈగల్ విధ్వంసం ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

## రాబిన్‌హుడ్‌గా నితిన్ నయా అవతార్.. గ్లింప్స్ అదిరిందంతే



టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్లలో ఒకడు వెంకీ కుడుముల. ఈ యువ దర్శకుడు నితిన్‌తో తెరకెక్కించిన భీష్మ సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. ఈ మూవీ టైటిల్‌ను ప్రకటిస్తూ.. గ్లింప్స్ వీడియోను షేర్ చేశారు. ఈ చిత్రానికి రాబిన్‌హుడ్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబ నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు. అంటూ సాగుతున్న గ్లింప్స్ వీడియో నితిన్ ఈ సారి సరికొత్త అవతారంలో కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. నితిన్ ఈ సారి దొంగగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్‌తో క్లారిటీ ఇచ్చారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫర్ కాగా.. ప్రవీణ్ పూడి ఎడిటర్. రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. బ్లూ థీమ్‌తో డిజైన్ చేసిన పోస్టర్‌లో నితిన్ మోడ్రన్ రాబిన్‌హుడ్‌గా కనిపిస్తూ సందడి చేస్తున్నాడు. సాంటాక్లాజ్ గెటప్‌లో కనిపిస్తూ తనదైన డైలాగ్ డెలివరీతో ఎంటర్‌టైన్ చేస్తున్నాడు. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న నితిన్‌కు రాబిన్‌హుడ్ ఖచ్చితంగా స్పెషల్ సినిమాగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని గ్లింప్స్‌తో అర్థమవుతోంది.

## ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా 'అలనాటి రామచంద్రుడు'.. టీజర్ విడుదల





కృష్ణ వంశీ, మోక్ష హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతున్న సినిమా అలనాటి రామచంద్రుడు. నూతన దర్శకుడు చిలుకూరి ఆకాష్ రెడ్డి ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా మేకర్స్.. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా ఈ మూవీ టీజర్ ను విడుదల చేశారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా వస్తున్న ఈ సినిమా టీజర్ సినీ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. విడుదలైన మూవీ పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఇందులో బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, చైతన్య గరికిపాటి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శశాంక్ తిరుపతి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# నాకు దక్కిన గౌరవం వాళ్లదే: చిరు



**హైదరాబాద్:** మెగాస్టార్ చిరంజీవికి కేంద్రం పద్మవిభూషణ్ ప్రకటించింది. పద్మవిభూషణ్ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని తన ట్విట్టర్ లో చిరంజీవి తెలిపారు. ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా తనని సొంత మనిషిగా, అన్నయ్యగా, బిడ్డగా భావించిన కోట్లాది మంది అభిమానులు ఆశీస్సులు, తన సినీ కుటుంబం అండదండలు, ప్రేమ ఆదరణ వల్లే ఈ రోజు స్థాయిలో ఉన్నానని చిరు పేర్కొన్నారు. తన దక్కిన గౌరవం వాళ్లదేనని ఆయన స్పష్టం చేశారు. తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు తాను ఏమిచ్చి రుణం తీర్చుకోగలను అని, తనపై చూపిస్తున్న కొండంత అభిమానానికి ప్రతిగా ఇస్తున్నది గోరంతే అని , తన 45 ఏళ్ల సినీ ప్రయాణంలో వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు వేశానని, వినోదం పంచడానికే శక్తి మేర ప్రయత్నిస్తున్నానని చెప్పారు. నిజజీవితంలో కూడా తన చుట్టూ ఉన్న సమాజానికి చేతనైనంత సాయం చేస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రతిష్ఠాత్మకమైన పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక చేసిన భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి చిరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి 1955 ఆగస్టు 22న మొగల్తూరులో జన్మించారు. 2006లో మెగాస్టార్ చిరంజీవి పద్మభూషన్ అందుకున్నారు. 1978లో పునాదిరాళ్లు అనే సినిమాతో చిరు సినీ రంగంలోకి ప్రవేశించారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినీరంగానికి చిరంజీవి విశేష సేవలు అందించారు. ఇప్పటివరకు 155 చిత్రాల్లో ఆయన నటించారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా సామాజిక సేవ చేస్తున్నారు. కరోనా వేళ సినీ కార్మికులకు నిత్యావసరాలు పంచారు. 2006లో చిరును ఎయు డాక్టరేట్‌తో సత్కరించింది. చిరు ఇప్పటివరకు మూడు నంది అవార్డులు, తొమ్మిది ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, 2016లో రఘుపతి వెంకయ్య అవార్డు, ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డులు అందుకున్నారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. గతంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కూడా పని చేశారు. 2012 నుంచి 2018 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు.

## ధనుష్ సినిమాలో పాపులర్ బాలీవుడ్ యాక్టర్.. ఇంతకీ పాత్రేంటో మరి..!



శేఖర్‌కమ్ముల, ధనుష్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర షూటింగ్ ఇటీవలే పూజాకార్యక్రమంతో మొదలైంది. 51గా వస్తోన్న తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో టాలెంటెడ్ బాలీవుడ్ యాక్టర్ జిమ్ సర్భ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇంతకీ జిమ్ సర్భ్ ఏలాంటి పాత్రలో కనిపించబోతున్నాడన్నది సస్పెన్స్ నెలకొంది. పద్మావత్, మిస్టర్ చటర్జీ వర్సెస్ నార్వే, మేడ్ ఇన్ హెవెన్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తుండగా.. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. లవ్‌స్టోరిలాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత శేఖర్ కమ్ముల నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా రాబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా ధనుష్ మరోవైపు స్వీయ దర్శకత్వంలో డీ50వ సినిమాను కూడా తెరకెక్కిస్తున్నాడని తెలిసిందే. టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ ఎస్‌జే సూర్య ఈ ప్రాజెక్టులో కీ రోల్ చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటించిన కెప్టెన్ మిల్లర్ తెలుగు వెర్షన్ నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది.

## పరీక్షలో చిట్టీలు పెట్టిన మలయాళ నటుడు.. ఆసక్తికరంగా బిజు మీనన్ 'తుండు' ట్రైలర్

'రణం', 'ఖతర్నాక్' వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న నటుడు మలయాళ నటుడు బిజుమీనన్. మలయాళంలో ఆయన ప్రత్యేకమైన పాత్రల్లో అలరిస్తూ వస్తున్నారు. ఆయన లాక్‌డౌన్‌లో చేసిన 'అయ్యప్పనుమ్ కోషియుమ్' సినిమా తెలుగులో భీమ్లా నాయక్ గా రీమేక్ అయ్యి సూపర్ హిట్ అందుకుంది. ఇదిలావుంటే బిజుమీనన్ నటిస్తున్న తాజా చిత్రం 'తుండు'. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. బేబీ జాన్ అనే కానిస్టేబుల్ పాత్రలో బిజుమీనన్ కనిపించనున్నాడు. బేబీ జాన్ తన ప్రమోషన్ కోసం పోలీస్ ఆఫీసర్స్ పబ్లిక్ ఎగ్జామినేషన్ పరీక్ష రాయాల్సి వస్తుంది. అయితే చిన్ననాటి నుంచి పరీక్షలంటే భయపడే బేబీ జాన్ పబ్లిక్ ఎగ్జామినేషన్ పరీక్షకు చిట్టిలు తీసుకువస్తాడు. అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ. కామెడీ పోలీస్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు
తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక
అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/
91 90525 22626
91 98485 99616

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written